2 లో..



**కానిస్టేబుల్ శీలం కమలాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి**

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 17 నవంబర్ 2025 పేజీలు : 14

## బుద్ధవనం అద్భుత నిర్మాణం

ఆర్ పి ఐ జాతీయ అధ్యక్షులు యశ్వంత్ అంబేద్కర్

ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బుద్ధవనం సందర్శించిన అంబేద్కర్ మనవడు

2 లో..



## బిసి రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

రిజర్వేషన్ల సాధన కోసం కలిసి పని చేద్దాం

- దీక్షకు మద్దతు తెలిపిన ఏమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, నవంబర్ 16,( ప్రజాజ్యోతి ):



వెనకబడిన తరగుతులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభత్వం కట్టుబడి వున్నదని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యపరిచి రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం బీసీ నాయకులపై ఉందని శాసన మండలి సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నరు. రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ సంక్షేమ సంఘం నాయకుడు తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ...మిగతా 2లో



## లాటరీల పేరుతో ఆర్థిక పరమైన మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

2లో

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చండూరు నవంబర్ 16 (ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా చండూరు మండలం తస్కానీగూడెంలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తస్కానికి గూడానికి చెందిన షేక్ లతీఫ్ మున్నాబి దంపతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేసింది, ప్రభుత్వం మంజూరు చేసిన ...మిగతా 2లో



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు...

యాదగిరిగుట్ట నవంబర్ 16(ప్రజా జ్యోతి):యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి కొండకింద నిర్వహించబడుతున్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతములు కార్తీక మాసం ఆఖరి వారం అవడంతో వ్రతములలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఆదివారం ఒకే రోజు 1850 వ్రతములు జరిగినవి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్రతపీఠ వద్దనే పాత్ర సామాగ్రి పూజా సామాగ్రి ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శంకర్ నాయక్ పర్యవేక్షకులు సురేందర్ రెడ్డి వ్రత మండపం ఇన్చార్జి ఎస్ చంద్రమౌళి పాల్గొన్నారు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





# లాటరీల పేరుతో ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

## సూర్యాపేట జిల్లా ఎస్పీ కే.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 16(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరి కొంతమంది కలిసి ఒక వ్యవస్థీకృతంగా ఏర్పడి 1000 కట్టు ఫ్లాట్ పట్టు అంటూ లాటరీ నిర్వహిస్తున్నారని ఇది చట్టపరంగా నేరమని ఎస్పీ తెలిపారు.లాటరీల పేరుతో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని అక్రమ ఆర్థిక లావాదేవీలకు పాల్పడుతున్న మోసగాళ్లపై అధికార యంత్రాంగం కఠిన చర్యలకు సిద్ధమైంది.ఇటీవల కాలంలో ఆన్‌లైన్,ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా 'లాటరీ గెలిచారు', 'బహుమతి పొందాలంటే ముందుగా ఫీజు చెల్లించాలి' వంటి పద్ధతుల్లో భారీ మోసాలు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పైన తెలిపిన వివరాల ప్రకారం ఈ రకమైన మోసాల వల్ల అనేక మంది తమ జీవిత సొమ్మును కోల్పోతున్నారు.ప్రజలను మభ్యపెట్టే నకిలీ లాటరీ ప్రకటనలను గుర్తించి చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులు తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలు లేదా కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు.లాటరీ పేరుతో ఎవరి నుంచి అయినా రూపాయిపైనా డబ్బులు అడగడం చట్ట విరుద్ధమని,ఇలాంటి మోసాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించనున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నమ్మకద్రోహులకు అవకాశమివ్వకూడదని విజ్ఞప్తి చేశారు.

# బుద్ధవనం అద్భుత నిర్మాణం

## ఆర్ పి ఐ జాతీయ అధ్యక్షులు యశ్వంత్ అంబేద్కర్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బుద్ధవనం సందర్శించిన అంబేద్కర్ మనవడు





**నాగార్జునసాగర్ నవంబర్ 16 ప్రజా జ్యోతి**

బుద్ధవనం అద్భుత నిర్మాణం అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ మనుమడు భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ అన్నరు,ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా లోని నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైనారు.ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం గెస్ట్ హౌస్ లో బస చేశారు.సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనంలో బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి వందనం ఘటించిన అనంతరం బుద్ధ వనములోని బుద్ధ చరితవనం,జాతకవనం, స్థూపవనం, ధ్యానవనం,మహాస్థూపాలను,సందర్శించారు.బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ విగ్రహం వద్ద బుద్ధ జ్యోతిని వెలిగించారు వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ వనం కండువాళ్ళతో సన్మానం చేసి మెమెంటోల ,బ్రోచర్లను బహూకరించారు బుద్ధవనం లోని శిల్పాల శైలిని,బుద్ధవనం విశేషాలను వారికి వారు వివరించారు.ఈ సందర్భంగా భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో బుద్ధవనాన్ని మహా అద్భుతంగా నిర్మించారని కొనియాడారు.బుద్ధవనం బౌద్ధ భిక్షువులకు,బౌద్ధ అభిమానులకు ఎంతో పవిత్రమైన ప్రదేశం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బుద్ధ వనాన్ని పూర్తిస్థాయిలో మరింతగా వేగంగా అభివృద్ధి చేయాలని అన్నారు.వీరితోపాటు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు దేవి ప్రసాద్,కెప్టెన్ ప్రవీణ్ నికాడే,మేజర చంద్రకాంత్,లక్ష్మయ్య,సమతా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కానిస్టేబుల్ శీలం కమలాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి

**పోలీసు కుటుంబం మంచి సోదరుని కోల్పోయింది**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 16(ప్రజాజ్యోతి):కానిస్టేబుల్ కమలాకర్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం పోలీసు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.కర్తవ్య నిబద్ధతతో సహచరుల అభిమానాన్ని సంపాదించిన కమలాకర్ మృతి అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది.కమలాకర్ మరణం కుటుంబానికి,పోలీసు శాఖకు తీరని లోటు అని ఎస్పీ తెలిపారు.బాధిత కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కమలాకర్ మృతదేహానికి ప్రభుత్వ హాస్పటల్ నందు కులమాలవేసి నివాళులు ఘటించారు జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్,సిఐ లు నాగేశ్వరరావు,వెంకటయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ తదితరులు హాజరై నివాళులు అర్పించారు.

# ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల

(మొదటి పేజీ తరువాయి)

నిధులతో పాటు తన సొంత నిధులను కొంత సమకూర్చుకొని ఇంటిని పూర్తి చేసుకున్నాడు షేక్ లతీఫ్. నియోజకవర్గంలోనే మొట్టమొదట ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న షేక్ లతీఫ్ ఇంటికెళ్లి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ అధికారులు స్థానిక



గ్రామపంచాయతీ కార్యదర్శి, తస్కానీ గూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు, చండూరు మండలం నాయకులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

## రిజర్వేషన్ల సాధన కోసం కలిసి పని చేద్దాం

## – దీక్షకు మద్దతు తెలిపిన ఏమ్మెల్సీ శంకర్ నాయక్

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన దీక్ష లో ఏమ్మెల్సీ శంకర్ నాయక్ మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, మండలిలో తీర్మానం చేసిందనికేంద్రప్రభుత్వానికి బిల్లు కాపీ పంపడం జరిగిందన్నారు. బిల్లు అమలు పరచకుండా గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ లో పెట్టించింది కేంద్ర ప్రభుత్వమని తెలిపారు.ప్రతి బీసీ బిడ్డ బిల్లు అమలు కోసం ఉద్యమం చేపట్టి బీజేపీ నాయకులపై ఒత్తిడి తేవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.బిల్లు ఆమోదం పొందే వరకు బీసీ నాయకులు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ రెండు నాలుకల దొరణితో బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు పరిచే విషయంలో ఏర్పడని ఆటంకం బీసీ రిజర్వేషన్లు అమలుపరిచే విషయంలో ఆటంక పరచడం తగదన్నారు. బీసీ సంఘం నాయకుడు తమ్మడ బోయిన అర్జున్ మాట్లాడుతూ రిజర్వేషన్ అమల పరిచే వరకు ఉద్యమం ఆగదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంచే విషయంలో తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, సలీం,సిద్ధం రాజు, ఉపేందర్, రవీందర్ గౌడ్,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వెంపటి లో ఘనంగా పడిపూజ మహోత్సవం





**తుంగతుర్తి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెంపటి గ్రామం ఆదివారం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. గురు స్వామి రచ్చ చంద్రమౌళి ఆధ్వర్యంలో..అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని రకరకాల పూలతో,పండ్లతో అలంకరించారు. గ్రామమంతా భక్తి భావంతో, అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు పూజకు హాజరై అయ్యప్ప స్వామికి భజనలతో కీర్తనలతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు చిర్ర దామోదర్, దేవరపు రమేష్,మురళి, చిర్ర నరేష్, సంపత్, వీరయ్య, వరుణ్, శ్రీనివాస్, శివ స్వాములు రేగటి లింగయ్య, నరసయ్య వేణు, సాంబయ్య, శంకర్, మల్లయ్య, వెంకన్న, అంజయ్య, మహేష్, పుల్లూరు వెంకన్న, వెంకన్న, రాము, వీరస్వామి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అయ్యప్ప, శివ స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన గీత కార్మికుడికి ఎక్స్గ్రేషన్ అందించాలి.

**ఆలేరు, నవంబర్ 16 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని గీత కార్మికులు వృత్తి ప్రమాదంలో గాయపడిన మృతి చెందిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్సిగ్రేషన్ అందించాలని గౌడ సంఘం డైరెక్టర్ బండి రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో ప్రజా జ్యోతి విలేకరుతో మాట్లాడుతూ ప్రతి గీత కార్మికునికి సేఫ్టీ మొకులు టీవీఎస్ వాహనాలు గీత కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



# సమాజ చైతన్యాని కి కమ్మ కులస్తులు బాసటగా నిలవాలి

## కార్తీక మాస వనభోజనాలు ఐక్యతకు, సమానత్వానికి నెలవులు

## కోదాడ ప్రాంత అభివృద్ధికి సహకారం అందిస్తాం.... మంత్రి తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన

## ఘనంగా కాకతీయ కమ్మ సంక్షేమ సంఘ కార్తీక మాస వనభోజనాలు

## వనభోజనాలకు తరలివచ్చిన వేలాదిమంది కమ్మ కులస్తులు

**కోదాడ టౌన్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):**

సమాజ చైతన్యానికి కమ్మ కులస్తులు బాసటగా నిలవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ తొండాపు దశరథ జనార్ధన్ రావులు అన్నారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట ఎర్నేని బాబు మామిడి తోటలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజన వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కమ్మ కులస్తులు అన్ని రంగాల్లో రాణించి కమ్మ




కులానికి వన్నె తేవాలన్నారు. అనాదిగా కమ్మ కులస్తులు సమాజంలో మార్గదర్శకంగా గౌరవ సూచకంగా వ్యవహరిస్తున్నారని అదే స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కూడా పాటించాలన్నారు. కోదాడ ప్రాంతా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్తీక మాసంలో మహిళలు చేసిన నోములు, వ్రతాలు, ఉపవాసాల పుణ్యఫలాలు అందరికీ



కలగాలన్నారు. వనభోజన మహోత్సవాలు కమ్మ కులస్తుల ఐక్యతకు సమానత్వానికి నెలవులన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సామాజిక వర్గంలో ఉన్న నిరుపేదలకు విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు.కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో కార్తీక మాస వనభోజనాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తురన్నారు. ఈ సందర్భంగా తొలుత గోపూజ, ఉసిరి చెట్టుకు పూజలు, శివలింగానికి పాలాభిషేకాలు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అతిథులను శాలువా మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. అధ్యకుడు ఎర్నేని బాబు అధ్యక్షతన జరిగిన ఈ



కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు, డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ రామారావు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డి.ఎస్.పి కృష్ణ ప్రసాద్ ముత్తినేని సైదేశ్వరరావు, తొండపు జగన్మోహన్రావు, తొండపు సతీష్, చుండూరు వెంకటేశ్వరరావు, మందలపు శేషు, నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావు, దండా వీరభద్రం, సాదినేని అప్పారావు, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, పోటు కోటేశ్వరరావు, చిట్టి బాబు, సామినేని శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఉప్పగండ్ల శ్రీనివాస్, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, కొడాలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఊపిరితిత్తులకు నిమోనియా రాకుండా కాపాడుకోండిలా!

**నాంపల్లి, నవంబర్,16(ప్రజా జ్యోతి):**

ఊపిరితిత్తులను బలంగా ఉంచి నిమోనియా రాకుండా కాపాడుకోవడానికి ఉదయం పరిగడుపునే గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలుపుకొని తాగాలి.అలాగే అల్లం రసం తీసుకున్న ఊపిరితిత్తులు శుభ్రమవుతాయి. మరికొన్ని ఆహార పదార్థాల ద్వారా కూడా లంగ్స్ ను కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

వెల్లుల్లి: వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే నిమోనియా లాంటి సమస్యలు రాకుండా రక్షిస్తుంది. అందుకే వెల్లుల్లినీ డైట్ లో చేర్చుకోవడం చాలా అవసరం అంటున్నారు.

అల్లం: అల్లంలోని జిన్జారాల్ అనే బయో యాక్టివ్ సమ్మేళనం ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందులోని యాంటీ ఇంఫ్లమెంటరీ గుణాలు లంగ్స్ ను ఆరోగ్యంగా ఉంచి నిమోనియా రాకుండా చూస్తాయి.

పసుపు: పసుపును వేడి పాలలో వేసుకుని తాగితే ఫలితం ఉంటుంది. పసుపులో ఆంటీ ఇంఫ్లమెంటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి అస్తమా, నిమోనియా ,బ్రాంకైటిస్ వంటి ఊపిరితిత్తుల సంబంధ ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతాయి.

ఆకుకూరలు: పాలకూర, బచ్చలకూర, తోటకూర వంటి ఆకుకూరల్లో యాంటీ ఇంఫ్లమెంటరీ, యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనం ఉంటాయి. అలాగే వీటిలోని విటమిన్ సి, కె ఫైబర్ రోగనిరోధక శక్తి పెంచి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్స్ నివారిస్తాయి.

కొవ్వు చేపలు: సర్డైన్, మా కారెల్, సాల్మన్ వంటి కొవ్వు చేపలు కలిగి ఉంటాయి. అలాగే వీటిలో యాంటీ ఇంఫ్లిమెంటరీ గుణాలు కలిగి ఉండడంతో గుండెతో పాటు ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడతాయి.

ఉల్లిపాయలు: ఉల్లిపాయలలోని పోషకాలు యాంటీ ఇంఫ్లిమెంటరీ



గుణాలు కలిగి ఉంటాయి. అస్తమా, బ్రాంకైటిస్ నిమోనియా వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇన్ఫెక్షన్లను రాకుండా చూస్తాయి.

యాపిల్: యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ సి ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది.

సిట్రస్ పండ్లు: బత్తాయి, నారింజ, గ్రేప్‌ఫ్రూట్స్, నిమ్మ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇన్ఫెక్షన్ రాకుండా కాపాడుతాయి.

బెర్రీస్: బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ వంటి బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి ఊపిరితిత్తులను డామేజ్ కాకుండా కాపాడుతాయి.

# త్రైత సిద్ధాంత గ్రంథాలను చదివి జ్ఞానం పొందాలి

## శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర గ్రంథాలు ఆధ్యాత్మికత కు ప్రతీకలు



**కోదాడ టౌన్,నవంబర్ 16 (ప్రజా జ్యోతి):**

కాకతీయ కమ్మ సంఘం వన భోజన ల్లో త్రైతసిద్ధాంత గ్రంథాల ప్రచారం త్రైత సిద్ధాంత గ్రంథాలను చదివి జ్ఞానం పొందాలనీ ప్రబోధ సేవా సమితి కోదాడ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వరావు అన్నారు. ఆది వారం కోదాడ లో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస వన భోజనాల్లో త్రైతసిద్ధాంత గ్రంథాల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధ నంద యోగీశ్వర 101 అధ్యాత్మిక గ్రంథాలు రచించారని వాటిని అధ్యయనం చేసి మోక్ష మార్గం పొందాలన్నారు. సమాజంలో ధర్మ రక్షణ కు త్రైత సిద్ధాంత గ్రంథాలతో త్రైత సిద్ధాంతవారి ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జాస్తి శివ రామ కృష్ణ , చల్ల నరసింహారావు, బుద్ధా సిరి, వెంకట నరసింహారావు,సుబ్బారావు, మహేష్, శైలజ, విజయ ఉన్నారు.

# ప్రారంభమైన కోటమైసమ్మ బ్రహ్మోత్సవాలు

నిడమనూరు, నవంబర్ 16(ప్రజాజ్యోతి):మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం గ్రామంలో ఆదివారం కోటమైసమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు ఈవో నవీన్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటమైసమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి మంగళవారం వరకు మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు 16నుంచి 18 వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నట్లు ఆలయ చైర్మన్ ఆంజనేయులు, ఈవో నవీన్ కుమార్ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 16న ఆదివారం ఉదయం చండీహెూమం,17న బలిహరణ, కుంభ నైవేద్యం సమర్ప ణ,18న అమ్మవారికి బోనాలు , దీపోత్సవం కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొని కోరారు





# తుంగతుర్తిలో ఘనంగా ఆర్యవైశ్యుల వనమహెూత్సవం

**తుంగతుర్తి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):**

కార్తీకమాసం సందర్భంగా తుంగతుర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వన మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉండి అన్ని రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం కార్తీక వన మహెూత్సవంలో పాల్గొని మాట్లాడుతూ… “పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. చెట్టు నాటడం కంటే, దాన్ని సంరక్షించడం మరింత ముఖ్యమైనది” అని తెలిపారు. యువతను ఎక్కువగా పర్యావరణ సేవాకార్యక్రమాల్లో పాల్గొనాలని



పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ సంఘ అధ్యక్షులుగా ఈగ నాగన్న, ప్రధాన కార్యదర్శుల గుండా శ్రీనివాస్, కోశాధికారి మాశెట్టి వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మహిళా సంఘం అధ్యక్షులుగా గుమ్మడవెల్లి అరుణ ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి అనూష, కోశాధికారి గోపారపు ఇందిర, యువజన సంఘం నూతన కమిటీలో అధ్యక్షులుగా సంతోష్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ కోశాధికారిగా నిరంజన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య ,గుమ్మడవెల్లి సోమయ్య, ఈగ లక్ష్మయ్య ఓరిగంటి శ్రీనివాస్, గోపారపు సత్యనారాయణ, సంఖ్యలో సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి

**మిర్యాలగూడ, నవంబర్ 16,( ప్రజాజ్యోతి ):**

ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మరణించిన సంఘటన మిర్యాలగూడ పట్టణం లో ఆదివారం చోటు చేసుకుంది పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని సుందనగర్ కు చెందిన జిల్లా నరేందర్ (42) అనే యువకుడు ఆదివారం ఉదయం తెలిసిన వ్యక్తి ఇంటి దగ్గర ప్లగ్ లో వైరు పెడుతుండ గా విద్యుత్ ఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.వెంటనే అతడిని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించగా అక్కడి వైద్యులు అతడిని పరీక్షించి అప్పటికే అతను మరణించినట్లుధ్రువీకరించడం జరిగిందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం నరేందర్ భౌతిక కాయాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతనిని కాపాడపోయిన మరో వ్యక్తి కి సైతం కరెంట్ షాక్



తగిలినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# సేవారంగంలో లయన్స్ క్లబ్ ముందంజ

**కేతిరెడ్డి రవీందర్ రెడ్డిబీ లతా విజయ్ కుమార్ రెడ్డి**

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు**





**తుంగతుర్తి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా సేవలందించడంలో లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉందని లైన్స్ క్లబ్ సభ్యులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డిబీ కేతిరెడ్డి లత విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో సూర్యాపేట, తుంగతుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఉదయం ప్రారంభమైన శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్యులు పాల్గొని సుమారు 105 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ముత్యబిందు, దూరదర్శనం, సమీప దృష్టి సమస్యలు, కంటి ఒత్తిడి వంటి పలు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు సకాలంలో చేయించుకోవడం చాలా ముఖ్యమన్నారు. ముఖ్యంగా కంటి సమస్యలు ముందుగా గుర్తిస్తే పెద్ద సమస్యల నుంచి తప్పించుకోవచ్చు అని తెలిపారు.ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సేవలు పొందారు. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు క్లబ్ సభ్యులు ప్రకటించారు. ఈ కార్య్ర కమంలో స్ఫూర్తి జిల్లా ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు కేతిరెడ్డి పద్మా రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు నిమ్మల వేణు, యాదగిరి, ఓరుగంటి శ్రీనివాస్, సుభాష్, తల్లాడ శ్రీను, కీరయ్య పాల్గొన్నారు.

## స్నేహానికి అండగ 50వేల సాయం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

మండలంలోని గౌస్కొండ గ్రామంలో వంగూరి నగేష్ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఆదివారం రోజున పోచంపల్లిలోని జిల్లా పరిషత్ 2004-2005 హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్న మిత్రులు వంగూరి నగేష్ కుటుంబానికి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణికి 50,000 రూపాయలు అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వారిలో కొంగరి కిషోర్, నల్లగంటి ప్రకాష్, గుండ్ల మహేష్, బూడిద హరిక్రాంత్, బొంగు కిరణ్, కందుకూరి కిషన్, వంగూరి రమేష్, వరికుప్పల బాలకృష్ణ, పాండాలా మల్లేష్ ఉన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలు హర్షనీయం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజాజ్యోతి)**

:ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షినియం అభినందనీయమని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కోహెన్స్ లైఫ్ సైన్స్ లిమిటెడ్ కంపెనీ ప్రక్కన ఉన్న



భరోసా సెంటర్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యపేట జిల్లా వైద్యాధికారి పెం దం వెంకటరమణ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మొదటగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నందుకు కోహెన్స్ మేనేజ్మెంట్ వారిని అభినందించారు.ఉచిత వైద్య పరీక్షలు చేసి వారి వ్యాధులను నిర్ధారించి వారికి కావలసిన నెలసరి మందుల్ని కూడా ఉచితంగా అందజేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.అనంతరం కంపెనీ ఏజీఎం హెచ్ఆర్ పైలాశంకరరావు మాట్లాడుతూ కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ వారి సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని లైఫ్ సైన్సెస్ పరిసర ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ మేనేజర్లు జిమ్ ఈ హెచ్,ఎస్ రమణారెడ్డి ఎం శ్రీనివాసరావు,దుస్సా సైదులు,వైద్య సిబ్బంది, కంపెనీ ఉద్యోగులు,పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో వాహనాల విస్తృత తనిఖీలు

**గుండాల, నవంబర్ 16(ప్రజా జ్యోతి) :**

గుండాల మండల పరిధిలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక పోలీస్ శాఖ జిల్లా అధికారులు ఆదేశానుసారం గుండాల ఎస్సై తేజం రెడ్డి తన సిబ్బందితో విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీ డ్రైవ్ చేపట్టారు.మండల కేంద్రం, ప్రధానచౌరస్తా వద్ద వందలాది వాహనాలను ఆపి పత్రాల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. తప్పనిసరి పత్రాలపై కఠిన తనిఖీలు పోలీసులు వాహనదారుల నుంచి ప్రధానంగా క్రింది పత్రాలను పరిశీలించారు: డ్రైవింగ్ లైసెన్స్ వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు బీమాజి కాలుష్య ధృవపత్రం %రోడ్ ఫిట్నెస్ సర్టిఫికేట్ హెల్మెట్,సీట్బెల్ట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా ధరిచాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్బెల్ట్ పెట్టకపోతే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు స్పష్టం చేశారు.హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు అధికమని,ఇటీవల జరిగిన కొన్ని ప్రమాదాలలో ప్రాణ నష్టం కూడా ఇదే కారణంగా జరిగిందని





అధికారులు పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని వాహనం నడిపిన వాహనం ఇచ్చిన వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు రవాణాశాఖ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి,నరేష్,సైదులు, యాదగిరి,తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితునికి 30 వేల ఆర్థిక సాయం చేసిన ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 16, (ప్రజాజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామానికి చెందిన వీరమల్ల వెంకటేష్ కు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రోడ్డు ప్రమాదంలో వెంకటేష్ గౌడ్ కాలు విరిగింది. గీత కార్మికుడైన వీరమల్ల వెంకటేష్ గౌడ్ గురించి ఈ ఎల్ వి ఫౌండేషన్ కు ఫౌండేషన్ సభ్యులు సమాచారం అందించారు. స్పందించిన ఫౌండేషన్ ఆదివారం ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ స్వయంగా వెళ్లి వీరమల్ల వెంకటేష్ ను పరామర్శించారు. అనంతరం 30 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# నేడు మిర్యాలగూడలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిల పర్యటన

### – పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న మంత్రులు

### కలెక్టర్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, నవంబర్ 16,( ప్రజాజ్యోతి ):**

ఈనెల 17న ( నేడు) మిర్యాలగూడ లో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు పర్యటించనున్నారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ప్రారంభోత్సవాలు చేయనున్నారు. పర్యటన ఏర్పాట్లను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), కలెక్టర్ ఇలా



త్రిపాఠి తో కలిసి పరిశీలించారు. చిల్లాపురం బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్,భద్రత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ హైదరాబాద్ నుండి చాపర్ లో వస్తున్న మంత్రులు ఉదయం 9:30 కు శెట్టిపాలెం మీదుగా అవంతిపురం వరకు నిర్మించనున్న ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కాల్వపల్లి వద్ద శంకుస్థాపనచేస్తారన్నారు. ఈదులగూడ వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న నిర్మాణం పూర్తి చేసుకున్న కేవీఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనం తో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మించిన నూతన



భవనాలను వారు ప్రారంభించనున్నారని తెలిపారు.అనంతరం నందిపాడు చౌరస్తా వద్ద రూ.75 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం స్థానిక అయ్యప్ప దేవాలయంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద కార్యక్రమంలో మంత్రులుపాల్గొంటారన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా తీర్చిదిద్ది మహానగరంగా సుందరీకరించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకతీ తంగా తానుబతికున్నంత కాలం సామాజిక సేవతోనే పనిచేస్తానని తెలిపారు. ఈ మంత్రుల పర్యటనలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొని మిర్యాలగూడ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ చైర్మన్ జి. శ్రీనివాస్,రెవిన్యూ ,మున్సిపాలిటీ అధికారులు ఉన్నారు.

# కోటయ్యగూడెం మాదన్న చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### కురంపల్లి వద్ద ఎస్ఎల్బీసీ కెనాల్ నుండి లిఫ్ట్ ద్వారా మాదన్న చెరువుని నింపాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం

**చండూరు నవంబర్ 16(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మండలం కోటయ్య గూడెం లోని మాదన్న చెరువును పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోటయ్య గూడెం గ్రామ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి ఆయన చెరువు కట్టను పరిశీలించారు.ఎమ్మార్పీ నుండి ఉదయ సముద్రం వరకు వచ్చే ఎస్ ఎల్ బి సి కెనాల్ పై కురంపల్లి వద్ద మోటార్ ని ఏర్పాటు చేసి నీటిని లిఫ్టు చేసినట్లయితే మాదన్న చెరువును నింపవచ్చని, ఈ చెరువు నిండితే ఉడతల పల్లి చెరువుతోపాటు కస్తాల గ్రామానికి చెందిన భూములు మొత్తం సస్యశ్యామలగా మారుతాయి అని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి వివరించారు. గతంలో జి ఎడవెల్లి గ్రామం నుండి చండూరు పట్టణానికి త్రాగునీటిని అందించడానికి ఏర్పాటుచేసిన పైపులైను వృధాగా ఉన్నదని కురంపల్లి వద్ద ఒక మోటార్ను ఏర్పాటు చేసి ఆ పైప్ లైన్ కి కనెక్షన్ చేసినట్లయితే చాలా తక్కువ ఖర్చుతో మాదన్న చెరువును నింపే అవకాశాలు ఉన్నాయని ఈ విషయాలను పరిశీలించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా మాదన్న చెరువు పై దృష్టి సారిస్తానని తెలిపారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**చండూరు నవంబర్ 16(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మండలం ఉడతలపల్లిలోని విజిఎల్ గార్డెన్ లో జరిగిన చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



వెంకట్ రెడ్డి సోదరుడి కుమారుడి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

# నేడు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయుటకు తుంగతుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు, మందుల సామేలు పర్యటించనున్నారు, మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో టియుఎఫ్ఐడిసి ద్వారా మంజూరైన నిధులు 5 కోట్లతో మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో ఉదయం 10.30 గంటలకు తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేల్, పలు అభివృద్ధి పనులు సిసి రోడ్లు, సిసి డ్రైన్లుమరియు బీటీ రోడ్డు నిర్మాణం శంకుస్థాపన కొరకు విచ్చేయుచున్నారు. ముందుగా ఉదయం 10:30 నిమిషాలకు వెంకటేశ్వర కాలనీ కామన్ నుండి శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు %జ జ% రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన 10:50 నిమిషాలకు అంగడి బజార్ నుండి కొత్తగా నిర్మించే సిసి రోడ్డు,అండర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం శంకుస్థాపన తర్వాత 11:15 నిమిషాలకు జామచెట్ల బావి నుండి కొండాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణం పనుల శంకుస్థాపనకు విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, గుండగోని రామచంద్రు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఎంఎస్పీఐ యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొనున్నారు



# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ సోషల్ జస్టిస్

## ముఖ్యమంత్రిఅఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి – బీసీ జేఏసీ నాయకుల డిమాండ్



**మిర్యాలగూడ, నవంబర్ 16,( ప్రజాజ్యోతి ):**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని బిసి జె ఏ సి మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షుడు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ జేఏసీ పట్టణ కన్వినర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ లు డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం పట్టణంలోని రాజీవ్ చౌరస్తా నుంచి సాగర్ రోడ్ లోని పూలే విగ్రహం వరకు 'రన్ ఫర్ సోషల్ జస్టిస్ 'పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడు తూ ముఖ్యమంత్రి బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. డిసెంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యేపార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ కూటమిలో ఉన్నటువంటి ఇండియా భాగస్వామ్య పక్షాలు పార్లమెంట్లో బిజెపిని నిలదీయాలని,బీసీల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు రిజర్వేషన్ల గురించి ఏమాత్రంపట్టించుకోకుండా ఉండడం సరికాద న్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారికి తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో,ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు,బీసీ విద్యార్థి సంఘం జేఏసీ అధ్యక్షుడు గాదగోని మహేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, వడ్డెర సంఘం నాయకులు వద్దిరాజు రాజ్ కుమార్, డివిఆర్ యాదవ్, అంజి బాబు యాదవ్,పి. చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను సన్మానించిన మైనార్టీ నేత రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం,** నవంబర్ 16, (ప్రజాజ్యోతి) : జూబ్లీహిల్స్ లో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ సన్మానించారు. ఆదివారం జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ లో రికార్డు స్థాయిలో మెజార్టీని సాధించినందుకు అభినందించారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 16 ( ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లక్కారం చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన 90వేల చేప పిల్లలను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మత్స్యకారులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నట్లుగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ చైర్మన్ పాశం సంజయ్ బాబు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, ఎండి హన్ను, బత్తుల విప్లవ కుమార్, కంచరకుంట్ల రాంరెడ్డి, దుబ్బాక ఆకాష్ రెడ్డి తదితరులతో పాట మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్

– వైద్య ఖర్చుల భారం తీసుకున్న నాయకుడు

– ప్రజల్లో చర్చనీయాంశం



**గుండాల నవంబర్ 16(ప్రజా జ్యోతి):**

తీవ్ర అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుండాల మండలంలోని రామరం గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రవీణ్ ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆదివారం పరామర్శించారు ఐసీయూలో చేరి ఉన్న ప్రవీణ్ ఆరోగ్య స్థితిని వైద్యుల నుంచి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు బాధిత కుటుంబం



ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన యాదగిరి గౌడ్ వెంటనే తమవంతుగా 25000 నగదు సహాయం అందజేశారు. వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో 2,50,000 విలువైన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రిడిట్)ను ఏర్పాటు చేయించి ప్రవీణ్ కుటుం బానికి అందించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్నదానం, గ్రూప్-2 ర్యాంకర్‌కు సన్మానం

**మిర్యాలగూడ, నవంబర్ 16,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో సామాజిక సేవకుడు గణపతి శ్రీను,గాంధీ ల ఆధ్వర్యంలో ఆదివారం గంగమ్మ గుడి వద్ద మాలాధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. పవిత్ర కార్తీక మాసంలో మాలాధారణ చేసిన స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల గ్రూప్–2 లో సెలెక్ట్ అయిన ఇరుగంటి నాగరాజు ను ఘనంగా సన్మానించారు. పేదరికంలో పుట్టి కష్టపడి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన నాగరాజు తల్లిదండ్రులతోపాటు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చాడు అని అన్నారు. అతని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ఉన్నత లక్ష్యాలతో చదువులో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, గురు స్వామి కట్టబోయిన శ్రీను, సంతోష్, నాగేందర్, భాష్యా, సైదులు, లక్ష్మయ్య, రమేష్,రవి, బొడ్డు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ నుండి సోమపదేవాలయం వరకు శ్రీ శివశక్తి పాదయాత్ర



పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు





**మిర్యాలగూడ, నవంబర్ 16,( ప్రజాజ్యోతి ):**

పవిత్ర కార్తీక మాసంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణం నుండి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సోమారం లోని (సోమప్ప) సోమేశ్వరాలయం వరకు శ్రీ శివశక్తి పాదయాత్ర పేరిట పెద్ద ఎత్తున భక్తులు పాదయాత్ర చేపట్టారు. పట్టణంలోని గణేష్ దేవాలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు భజనలు కోలాటాలు సంకీర్తనలతో పాదయాత్ర మొదలుపెట్టగా గ్రామ గ్రామాన భక్తులు నీరాజనాలు పలుకుతూ వారితో కలిసి పాదయాత్రలో పాల్గొని, సోమారం చేరుకున్నారు. ఆవుపాలతో స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. కార్తీకదీపం వెలిగించారు. భక్తిపారవశ్యం తో శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం రచ్చ సత్యనారాయణ, కటకం రామకృష్ణ ఆధ్వర్యంలో అభిషేకాలు, సుమారు 1500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇనకుల రామ్మోహన్రావు, కోల సైదులు, రచ్చ మధు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, జయిని శ్రవణ్, కోలా శ్రీనివాస్, లీలా తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంబావి లో ఆలయ నిర్మాణానికి భూమి పూజ

- గ్రామస్తుల సహకారం ను ప్రశంసించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**చౌటుప్పల్, నవంబర్ 16 ( ప్రజా జ్యోతి )**

గ్రామస్తుల సహకారంతో శ్రీ సీతారామ భక్తంజనేయ స్వామి దేవాలయం నిర్మించుకోవడం సంతోష దాయకమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలో నూతనంగా చేపట్టిన శ్రీ సీతారామ భక్తాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం పనులకు శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేవాలయం నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడి, గ్రామ అభివృద్ధికి ఇది తోడ్పడుతుందన్నారు. భూమి పూజ కార్యక్రమం లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం కొండయ్య, మాజీ ఎంపీటీసీ కంది జంగమ్మ భూపాల్ రెడ్డి, పన్నాల ప్రతాపరెడ్డి, కంది రవికాంత్ రెడ్డి, కంది దాన్ రెడ్డి,పలాది బిక్షపతి, పన్నాల మధు, వనం రాఘవేంద్ర, గణేష్, మాచర్ల సంతోష్ దేవాలయ కమిటీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ

## జడ శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు

**మఠంపల్లి నవంబర్ 16(ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండల ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం పెదవీడు గ్రామంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వమే సాధించుకున్న కార్మిక హక్కులను హరించే ప్రయత్నం లో భాగమే నరేంద్ర మోడీ విధానాలని వ్యతిరేకించాలనిదేశ జనాభాలో సగానికి పైగా కార్మిక వర్గం ఉన్నదని ఆ కార్మిక వర్గానికి చేయాల్సింది చేయకపోగా ఉన్న హక్కులను తీసివేస్తూ కార్పోరేట్ పెట్టుబడిదారీ శక్తులకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ అని ఆయన దుయ్యబట్టారు.రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం కదం తొక్కుతుందని ఆ గాలిలో నరేంద్ర మోడీ కొట్టుకొని పోవడం ఖాయం అని ఆయన అన్నారు.దేశంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అప్రెంటిస్ థర్డ్ పార్టీ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని కార్మికులకు కనీస వేతనం నెలకు 26000 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని సంఘటిత అసంఘటిత కార్మికులందరికీ నెలకు కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరను చట్టం చేయాలని స్కీం వర్కర్ల కనీస వేతనం ఈఎస్ఐ,పిఎఫ్ గ్రాడ్యుటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించి గ్రామీణ ఉపాధి హామీ పనిని సంవత్సరానికి ?200 రోజు కల్పించాలని రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటియుసి మండల నాయకులు షేక్ రన్ మియా, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శనగండ్ల చిన్న జాను,కార్యదర్శి దేశ బోయిన వీరయ్య,సయ్యద్ ఇబ్రహీం, చిన్న పొంగు శ్రీను, ఎస్కే హనీప్పి,వీరబాబు,ఆర్.లాజర్, కొత్తపల్లి ఇసాన్,డి.మట్టయ్య, ఎస్కే అసనుమియా,ఎస్కే బడే సాబ్,ఎస్కే సలీం, ఆదం తదితరులు పాల్గొన్నారు



# స్కూల్ ఉపాధ్యాయులు పైన సస్పెండ్ వేటు

**మునుగోడు, నవంబర్,16, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల చదువుతున్న విద్యార్థిని హనుమాన్ మాల ధరించాడని అట్టి విద్యార్థిపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఇట్టి విషయాన్ని తెలుసుకున్న జాతీయ జనత యువ మోర్చా నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఫిర్యాదు చెయ్యగా ఉన్నంత అధికారులు వెంటనే స్పందించి ఉపాధ్యాయుని గేరే నరసింహ సస్పెండ్ చేయడం జరిగింది విద్యార్థులు మాల ధరించిన వారిపట్ల చులకనగా చూడొద్దని మాలలు ధరించిన సాములు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ ఘటన జరగటం బాధ కరం- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య







**యాదగిరిగుట్ట నవంబర్16(ప్రజా జ్యోతి)**

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో 18 గొర్రెలు కుక్కల దాడి లో మృతి చెందగా సంఘటన స్థలానికి వెళ్లి తోటకూర వీరస్వామి వీరమ్మ బాధిత కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు.ఈ ఘటన జరగటం బాధాకరమని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు..ఈ సందర్భంగా వారికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేసారు.సంబంధిత అధికారుల తో మాట్లాడి వారికి న్యాయం చేయాలన్నారు.

# యాదగిరిగుట్టకు కోటి రూపాయల ఆదాయం

**యాదగిరిగుట్ట నవంబర్ 16(ప్రజా జ్యోతి):**

కార్తీకమాసం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని పూజా కైంకర్యములు , మొక్కులు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంలో దేవస్థానంలోని వివిద



విభాగాల ద్వారా శ్రీ స్వామి వారికి ఒక రోజు భక్తుల నుంచి కానుకల రూపంలో వచ్చిన ఆదాయం కోటి రూపాయలకు పైగా సమకూరినట్లు ఆలయ అధికారులు తెలియజేశారు. రూ. 1,04,52,688/- (రూపాయలు ఒక కోటి నాలుగు లక్షల యాభై రెండు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) ఈ ఆదాయం ఇటీవల కాలంలో నమోదైన అత్యధిక ఆదాయాలలో ఒకటిగా నిలిచింది. ఈరోజు విశేషంగా సుమారు



1,06,700 మంది భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ రోజు కార్తీక మాసము మూడవ ఆదివారం సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధాలతో కొండక్రింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమండపము నందు 1862 నం.లు మరియు పాతగుట్ట ఆలయం నందు 203 నం.లు వ్రతాలు మొత్తము 2065 నం.లు వ్రతాలు ఆచరించుకొనియున్నారు. టెంపుల్ ఈవో ఆధ్వర్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేశామన్నారు. దేవస్థానంలోని కియోస్క్ మెషిన్ ద్వారా మొత్తం రూ. 3,50,000/- ట్రాన్సాక్షన్ అయినట్లు అధికారులు పేర్కొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్య సంపద ఇనిస్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి వరుణ్ శర్మ హైద్రాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.



# బీసీలకు 42 శాతం విద్య ఉద్యోగం

### రాజకీయ లలో చట్టబద్ధత కల్పించాలని

### బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



మునుగోడు, నవంబర్,16,(ప్రజా జ్యోతి)

ఆదివారం ఉదయం మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి చౌటుప్పల్ రోడ్డు హైస్కూల్ నల్లగొండ రోడ్డు మార్కెట్ యాడ్ వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బూడిది లింగయ్య యాదవ్ ,మునుగోడు మండల అధ్యక్షులు గుంటూజూ వెంకటాచారి , మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,సిపిఐ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు విధుల కంతి కైలాసం ,బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, నేరటి మల్లేష్ ,ఈర్ల లింగస్వామి ,పర్వతం గోవర్ధన్ ,దొరమామిడి యాదప్ప ,నవీన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాట్నాలోని గాంధీ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం

### మరోమారు ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్..!

### సీఎం ఎవరనేదానిపై అధికారికంగా ఇప్పటికీ వెలువడని ప్రకటన

**హైద్రాబాద్**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నెల 14న ఫలితాలు వెలువడగా, ప్రస్తుతం నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న లేదా 20వ తేదీన బీహార్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇందుకు పాట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మైదానంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని సమాచారం. మరోమారు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని ఎన్డీయే కూటమి వర్గాలు పేర్కొన్నాయి. అయితే, నూతన సీఎం ఎవరనే దానిపై ఇప్పటి వరకూ అధికారికంగా ఎన్డీయే కూటమి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

# ఎర్రకోట పేలుడు.. ఘటనా స్థలంలో సైన్యం బుల్లెట్లు..

**హైద్రాబాద్**

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై దర్యాప్తు బృందాలు విచారణను వేగవంతం చేశాయి. ఈ కేసులో కీలక ఆధారాలు లభించాయి. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందాలు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇవి సైనికులు వాడే 9 ఎంఎం కాట్రిడ్జ్‌లు అని వెల్లడించారు. అయితే, ఆ ప్రదేశంలో ఎలాంటి తుపాకీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు.ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా సిబ్బందికి అందించిన బుల్లెట్లను పరిశీలించామని, స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు వారికి సంబంధించినవి కావని పోలీసులు ధ్రువీకరించారు.